



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం మే 30 2025 సంపుటి :0 సంచిక :225 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదు




మేడ్చల్: దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చినట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లోని బాచుపల్లిలో కాంగ్రెస్ 'జైహింద్ ర్యాలీ' నిర్వహించింది. వీఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగిన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు.

2లో

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడ్చల్‌లోని బాచుపల్లిలో కాంగ్రెస్ 'జైహింద్ ర్యాలీ'లో పాల్గొన్నారు.
- దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని, భారత సైన్యం విజయవంతంగా 'ఆపరేషన్ సింధూర్' నిర్వహించిందని అన్నారు.
- రాజకీయాలకు అతీతంగా 'ఆపరేషన్ సింధూర్'కు మద్దతిచ్చినట్లు తెలిపారు.
- గతంలో 'ఆపరేషన్ సింధూర్'కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశామని, పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని ప్రధాని మోడీకి మద్దతు తెలిపినట్లు చెప్పారు.
- 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదని, యుద్ధం ఆగిపోయిందని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధం తానే ఆపానని ప్రకటించారని విమర్శించారు.
- యుద్ధానికి మద్దతివ్వాలని అఖిలపక్షం నిర్వహించిన ప్రధాని మోడీ, యుద్ధం ఆపే విషయంలో ఎందుకు చర్చించలేదని

## బెంగాల్‌లో 'నిర్మమత సర్కార్': మోదీ మండిపాటు



2లో

ఘర్షణల సమయంలో ప్రజలు బాధపడుతున్నా మమతా బెనర్జీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని ప్రధానిమోదీ దుయ్యబట్టారు.

## కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు

కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారుగానీ.. ఆయుధ డెలివరీలు మాత్రం పూర్తి చేయరని వాయుసేనాధిపతి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.




2లో

## భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్టేట్ ఫైట్ చేయదు: ఈటల రాజేందర్



తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

2లో

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు: భట్టి విక్రమార్క

ఖమ్మం: అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క (%దీప్తుఫ్ఱ ఎఱనితీఘుఝతీస్ఝ%) అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు.

"రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



## జూరాలకు భారీగా వరద నీరు.. 12 గేట్లు ఎత్తివేత



2లో

## సొంత పార్టీ వాళ్లే ఓడించారు..

### భారాస ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



2లో

## కవితలో ఇంత ఆవేదన ఉందని ఇవాళే తెలిసింది




2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం మే 30 2025

## ఆడుకుంటూ నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి





**దోమ కరపత్రం ప్రతినిధి మే 29**

నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన గురువారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన చిన్నారులు గొల్ల మహేష్ 11సంవత్సరాలు, కుక్కలి శివతేజ11 సంవత్సరాలు పొలానికి వెళ్లి వస్తామని ఇంట్లో నుండి బయలు దేరి గ్రామ శివారులో గల తవ్విన గుంత దగ్గర ఆడుకుంటూ నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందటం జరిగిందని తండ్రి గొల్ల ఇస్వయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చిరుత దాడిలో మేక మృతి



**చౌడాపూర్ కరపత్రం ప్రతినిధి మే 29**

చిరుత దాడిలో మేక మృతి చెందిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది.బాదిత రైతు సంటి అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామ సమీపంలో పొలము వద్ద రోజు మాదిరిగా యధావిధిగా మేకని కట్టేసి ఇంటికి వెళ్లడం జరిగింది. గురువారం ఉదయం 7 గంటలకు పొలానికి వెళ్లి చూడగా మేక చిరుత దాడిలో మృతి చెంది కనిపించిందని తెలిపాడు.అడవి శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో రైతు కన్నీరు మున్నీరు అయ్యారు. గతంలో అడవి జంతువుల దాడిలో పశువులు కూడా మృతి చెందినవి అని అన్నారు.దీంతో స్థానిక రైతులు భయ ఆందోళనకు గురవు తున్నారని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### మాజీ నార్ మాక్స్ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి

**పరిగి కరపత్రం ప్రతినిధి మే 29**



పరిగి మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన గొల్ల శ్రీశైలం కు 1,36000 రూపాయల సీఎం సహాయక నిధి చెక్కును మాజీ నార్ మాక్స్ డైరెక్టర్ వెంకట్ రామిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. గోల్ల అలవేలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది గ్రామానికి వచ్చిన తర్వాత ఆసుపత్రి ఖర్చులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మంజూరు చేయించడం జరిగిందన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం సహాయక నిధి అనారోగ్యానికి గురైన నిరుపేదలకు వరం లాంటిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సాబీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు మల్లేష్, మహేందర్,నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన: కుల్కచర్ల ఎస్సై రమేష్

**కుల్కచర్ల కరపత్రం ప్రతినిధి మే 29**



కుల్కచర్ల మండల కేంద్రంలో వాహనదారులకు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ...ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెంట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు వాహనంలో అందుబాటులో ఉంచు కోవాల న్నారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు భద్రత నియమ నిబంధనలను తప్పనిసరిగా వాహనదారులు పాటించాలన్నారు. అతివేగం ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదు

మొదటిపేజీ తరువాయి

" ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా నెక్లెస్ రోడ్డులో ర్యాలీ చేశాం. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపాం. 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదు. కానీ, యుద్ధం ఆపేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం తానే ఆపానని ప్రకటించారు. యుద్ధానికి మద్దతివ్వాలని అఖిలపక్షం నిర్వహించిన ప్రధాని మోదీ.. యుద్ధం ఆపే విషయంలో ఎందుకు చర్చించలేదు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడు. గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారు. గల్వాన్ ఘటనలో మన కర్నల్ సంతోష్‌ను పొట్టన పెట్టుకుంటే ఏమీ చేయలేకపోయాం. 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చింది. యుద్ధం ఆపాలని అప్పటి అమెరికా అధ్యక్షుడు... ఇందిరాగాంధీని బెదిరించారు. కానీ, ఆమె బెదిరింపులకు లొంగలేదు. పాక్‌ను ఓడించి.. ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారు" అని రేవంత్ అన్నారు.

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు: భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. "భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోంది. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలి. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతా" అని ఈటల తెలిపారు.

"భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా?" అని ఈటల ప్రశ్నించారు.

## కవితలో ఇంత ఆవేదన ఉందని ఇవాళే తెలిసింది




మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాజకీయాల్లో ప్రకంపనలు సహజమని, చాలా పార్టీల్లో ఇలాంటి ప్రకంపనలు చూశామని మాజీ ఎంపీ, భారాస నేత వినోద్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఇలాంటి విషయాల్లో తమ పార్టీ మొదటిది కాదు.. చివరిది కాదని వ్యాఖ్యానించారు. భాజపాతో పనిచేయాలనుకుంటే ఎప్పుడో పొత్తు పెట్టుకునేవాళ్లమన్నారు. కవితలో ఇంత ఆవేదన ఉందని ఇవాళే తెలిసిందని.. ఆమెతో మాట్లాడే ప్రయత్నం చేస్తానని తెలిపారు. త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని పూర్తి విశ్వాసంతో ఉన్నట్టు చెప్పారు.

### కవిత ఏమన్నారంటే?

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయిందని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని ఆరోపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే నేతలెవరూ స్పందించకపోతే ఎలా? నాకు నీతులు చెబుతూ కోవర్టులు ఉన్నారంటున్నారు. నా మీద పడి ఏడిస్తే ఎలా?ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా? లిక్కర్ కేసు సమయంలో రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీ చేస్తే సొంత పార్టీ వాళ్లే కుట్రపూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, భాజపాపై మాట్లాడాలి కానీ.. నాపై దాడి చేస్తే ఎలా?

భారాసను గంపగుత్తగా భాజపాకు అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. భాజపాలో భారాస విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నాపై దుష్ప్రచారం చేస్తున్నా పార్టీ స్పందించలేదు. నన్ను పార్టీ నుంచి ఎవరు బయటకు పంపుతారు?.. అంత సీన్ లేదు. కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. భారాసలో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే పనిచేస్తాను. వెన్నుపోటు పొడవడం నా లక్షణం కాదు... నేరుగానే పోరాడతాను. కొత్త పార్టీ అవసరం లేదు.. ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలు. లేఖలో నేను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుందా? కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? కడుపులో విషం పెట్టుకుని బయటకు నవ్వుతూ ఉండలేను. నా తండ్రికి వందల లేఖలు రాశాను.. తప్పేంటి?సాధారణంగా కేసీఆర్ లేఖను చదివాక చింపుతారు. ఈసారి అలా చింపలేదు. కుట్ర ఎవరు చేశారో నాకు తెలియదు... బయటపెట్టాలని అంటున్నాను. లీకు వీరుడా.. లీకు వీరులా? అనేది తెలియాలి" అని కవిత అన్నారు.

# సొంత పార్టీ వాళ్లే ఓడించారు..

## భారాస ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయిందని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.

హైదరాబాద్: భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయిందని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని ఆరోపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.

### లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపమా?

"కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే నేతలెవరూ స్పందించకపోతే ఎలా? నాకు నీతులు చెబుతూ కోవర్టులు ఉన్నారంటున్నారు. నా మీద పడి ఏడిస్తే ఎలా?ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా? లిక్కర్ కేసు సమయంలో రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీ చేస్తే సొంత పార్టీ వాళ్లే కుట్రపూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, భాజపాపై మాట్లాడాలి కానీ.. నాపై దాడి చేస్తే ఎలా?

### జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే వ్యతిరేకించా

భారాసను గంపగుత్తగా భాజపాకు అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. భాజపాలో భారాస విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నాపై దుష్ప్రచారం చేస్తున్నా పార్టీ స్పందించలేదు. నన్ను పార్టీ నుంచి ఎవరు బయటకు పంపుతారు?.. అంత సీన్ లేదు. కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. భారాసలో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే పనిచేస్తాను. వెన్నుపోటు పొడవడం నా లక్షణం కాదు... నేరుగానే పోరాడతాను. కొత్త పార్టీ అవసరం లేదు.. ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలు. లేఖలో నేను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుందా? కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? కడుపులో విషం పెట్టుకుని బయటకు నవ్వుతూ ఉండలేను. నా తండ్రికి వందల లేఖలు రాశాను.. తప్పేంటి?సాధారణంగా కేసీఆర్ లేఖను చదివాక చింపుతారు. ఈసారి అలా చింపలేదు. కుట్ర ఎవరు చేశారో నాకు తెలియదు... బయటపెట్టాలని అంటున్నాను. లీకు వీరుడా.. లీకు వీరులా? అనేది తెలియాలి.

### కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో పనిచేశా

దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి నాపై పోరాడుతామంటే ఎలా?దొంగల్ని పట్టుకోమంటే చేతగాక నాపై ప్రతాపం చూపితే ఎలా? పార్టీ నాది అని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుంది. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే.. కేవలం 'ఎక్స్'లో పోస్టు పెట్టి వదిలేస్తే ఎలా? నేను ఏనాడూ పదవుల కోసం పోరాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ ఉద్యమంలో సైనికురాలిగా పనిచేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన ఉన్నారు తప్ప.. చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి? వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్.. గౌరవం ఉంటుంది. తెలంగాణ జాగృతి ఉద్యమ సంస్థ.. అది ఇవాళ పుట్టింది కాదు. పార్టీ చేయని కార్యక్రమాలను జాగృతి తరఫున చేస్తున్నాను. సాంస్కృతిక, సమకాలీన అంశాలపై బలంగా పోరాడాం.

### నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర..

నా తండ్రిని, నా కుటుంబాన్ని వదిలి నేనెందుకు వెళ్తాను?నా కుటుంబానికి నన్ను దూరం చేసే ప్రయత్నం జరుగుతోంది. దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలి. నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారు. నేను ఎవరి నాయకత్వం కింద పనిచేయను.. కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. దామోదర్‌రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో నాకు తెలియదు. వాళ్లిద్దరూ ఎవరికి దగ్గరో తెలుసు కదా! వేరే నేత అంశంలో స్పందించిన పార్టీ.. నా విషయంలో ఎందుకు స్పందించడం లేదు? భారాస బలహీనమైతే కాంగ్రెస్, భాజపాలకు లాభం చేకూరుతుంది. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి కానీ.. 'ఎక్స్'లో పోస్టులకు పరిమితమైతే ఎలా?" అని కవిత ఘాటుగా వ్యాఖ్యానించారు.

## జూరాలకు భారీగా వరద నీరు.. 12 గేట్లు ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి



ధరూర్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయానికి భారీగా వరద నీరు పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఇప్పటివరకు 12 గేట్లు ఎత్తి దాదాపు 82వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. గత 18ఏళ్ల కాలంలో మే నెలలో జూరాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారని పరీవాహక గ్రామాల ప్రజలు చెబుతున్నారు.


మరోవైపు, కర్ణాటక, మహారాష్ట్రలలో కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టులో ఈ ఉదయానికి 6,900 క్యూసెక్కుల వరకు ఉన్న వరద నీరు.. మధ్యాహ్నానికి 80వేల క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 9.657 టీఎంసీలు. అయితే, మధ్యాహ్నం 3గంటల సమయానికి జలాశయంలో నీటినిల్వ 7.682 టీఎంసీలకు చేరింది. సాయంత్రం అరు గంటలకు వరద 66వేల క్యూసెక్కులకు వరద పెరగటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.మహారాష్ట్రలోని ఉజని డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా జలాశయంలోకి వరద పోటెత్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గురువారం రాత్రి వరకు జూరాలకు వచ్చే వరద లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని జూరాల ప్రాజెక్టు ఈఈ జుబేర్ అహ్మద్ తెలిపారు.

# సంగీతంలో ఎటువంటి శిక్షణ లేని నేను

# ఈ స్థాయిలో ఉండడం దేవుడిచ్చిన వరం

- నా గురించి నేనే చెప్పుకోవాలి
- లోకంలో నాలాంటి వారు అరుదు
- నాకంటే ముందు నాలాంటి వారు రాలేదు
- ఇది దేవుడిచ్చిన వరం, సంగీత ప్రియుల ఆశీర్వాదం

**కరుణాకర్ మల్లిగారి,**
**కరపత్రం సినీ డెస్క్ సౌజన్యంతో**



సినిమా సంగీతానికి సంబంధించి చాలా గొప్పవారు ఉన్నారు. అయితే వాళ్లంతా కూడా ఎవరో ఒకరిని గురువుగా భావించి .. వారి దగ్గర సంగీతం నేర్చుకున్నారు. బాగా అనుభవం గడించిన తరువాత వాళ్లు సంగీతం చేయడం మొదలుపెట్టారు. కానీ నేను అలా కాదు .. ఎవరి దగ్గరా నేర్చుకోలేదు.
ఒక కుగ్రామంలో పుట్టిపెరిగాను. అక్కడ సంగీతం నేర్చుకునే అవకాశమే లేదు. అలాంటి పరిస్థితి నుంచి ఈ స్థాయికి నేను రావడానికి కారణం ఆ దేవుడే. ఇది ఆయన ఇచ్చిన వరంగానే నేను భావిస్తూ ఉంటాను అని అన్నారు. ఇళయరాజా తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. " పాండిత్యం ఉన్నవారు తమ గురించి తామే చెప్పుకోవాలి. లేకపోతే ఎవరికీ తెలియదు. అలా నా గురించి నేను మాత్రమే చెప్పుకోవాలి. నా విషయానికి వస్తే, లోకంలో నాలాంటివారు లేరు .. ఇకపై నాలాంటివారు వస్తారా అంటే రారు అనే చెబుతాను. నాకంటే ముందు నాలాంటివారు ఎవరైనా ఉన్నారా అంటే లేరనే చెబుతాను" అని అన్నారు.సినిమా పాట గురించి తెలిసినవారికి ఇళయరాజా పేరు తెలియకుండా ఉండదు.స్వరాల మాంత్రికుడిగా ఆయనకి పేరు ఉంది. పోస్టర్ పై ఉన్న ఆయన పేరే ప్రేక్షకులను సినిమాలకు రప్పించిన రోజులున్నాయి.ఆయన పాటల కారణంగానే విజయవంతమైన సినిమాలు ఉన్నాయి. ఆయన అందించిన పాటల కారణంగా పాప్యులర్ అయిన హీరోలున్నారు. ఆయన అంతటి వేగంగా బాణీలు కట్టే సంగీత దర్శకులు బహుకొద్ది మంది అనే చెప్పాలి.వెయ్యికి పైగా చిత్రాలకు స్వరకర్తగా, 8,000 కంటే ఎక్కువ పాటలు రికార్డ్ చేసి, నాలుగు దశాబ్దాల కెరీర్‌లో మరెవరూ సాధించని విధంగా ఎక్కువ హిట్‌లను అందించిన ఇళయరాజా, ఒక లెజెండ్.ఇళయరాజాను భారతదేశం నుండి వచ్చిన ప్రపంచ సహస్రాబ్ది సంగీత మేధావి అని పిలవడం సముచితంగా ఉంటుంది.

**సినీ సంగీత ప్రపంచంలో ఇళయరాజాది ఒక ప్రత్యేక స్థానం**

# ఒంటరి అనాధ వృద్ధురాలికి

# కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేయుత

**- జగిత్యాల వృద్ధాశ్రమానికి తరలింపు**

**గాజెంగి మహేశ్వర్, మెటుపల్లి కరపత్రం**

దీన స్దితి , కల్లు కనబడవు, నా అనే వారు లేరు కూడు గూడు లేనీ ఓ వృద్దు రాలిని ఆదరించి ఆశ్రయం కల్పించిన కోరుట్ల ఎమ్మెల్యే ఉదార సేవా గుణాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మాపూర్ గ్రామనికి చెందిన సింగశేట్టి లచ్చవ్వ గత 6 సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయింది.లచ్చవ్వ అనాధగా మారింది.కండ్లు కనపడని ఈమెకు నా అనే వారు ఎవరు లేక పూరి గుడిసెలో మగ్గుతున్నది. ఇంతకాలం ఆ అనాధ వృద్ధురాలిని ఆ పక్కనే వుండే తోపారపు నర్సయ్య-శారదా దంపతులు అన్నం పెట్టి యోగక్షేమాలు చూసారు.తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించడానికి వచ్చిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టి కి ఇబ్రహీంపట్నం మండల మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ఆ వృద్ధురాలి దీన పరిస్థితిని వివరించారు.ఆ అనాధ వృద్ధురాలి దీనావస్థను చూసి చలించిన ఎమ్మెల్యే సంజయ్ వెంటనే జిల్లా సంక్షేమ అధికారితో మాట్లాడి జగిత్యాల లోని వృద్ధుల అనాదాశ్రమానికి తరలించారు.స్థానిక నాయకులు నోముల రంజిత్ రెడ్డి అనాధ వృద్ధురాలిని ఆశ్రమం కి గురువారం అప్పగించి ఆ వివరాలను ఎమ్మెల్యే సంజయ్ కి తెలిపారు.ఎమ్మెల్యే తో పాటు ఆ అనాధ వృద్ధురాలిని అక్కున చేర్చుకున్న స్థానిక నాయకులను పలువురు అభినందించారు.



-ఒంటరి అనాధ వృద్ధ రాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్



- వృద్ధురాలిని ఆశ్రమం కు తరలిస్తున్న దృశ్యం

# ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న

# జవాన్ కు సన్మానం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

ఆపరేషన్ సింధూర్ దేశానికి అత్యంత కీలకమైన ఆర్మీ మిషన్.ఈ కీలక మిషన్ లో భాగస్వామిగా ఉన్న జవాన్ ను 1993-94 పదవతరగతి మిత్ర బృందం ,చిన్న నాటి మిత్రులు సన్మానించారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామ నివాసి, ఆర్మీ జవాన్ శ్రీ తోట రమేష్ ఇటీవల సెలవుపై వచ్చిన సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు.దేశ రక్షణలో ముందు వరుసలో ఉన్న జవాన్ ను రమేష్ జూనియర్ కమిషనర్ ఆఫీసర్ గా ఆపరేషన్ సింధూర్ లో రమేష్ పాల్గొన్నారు.తనకున్న కార్గిల్ యుద్ధ అనుభవంతో,ఆపరేషన్ సింధూర్ లో తన ప్రాణాలను పణంగా పెట్టి విధిని నిర్వర్తించాడు.నేల తల్లి భరత మాతా సేవలో ఉన్న మన ప్రాంత బిడ్డ శ్రీ రమేశ్.రమేష్ సెలవుపై పుట్టిన ఊరికి వచ్చిన సందర్భంగా మిత్రులు శ్రీ రమేశ్ సన్మానించారు.వారి తల్లి భాగ్యలక్ష్మిని, భార్య తోట లత ను ఘనంగా సన్మానించారు.నా కొడుకు సింధూర్ ఆపరేషన్ లో పాల్గొన్నాడు. అతని దేశ సేవ మాకు ఎంతో గౌరవం దక్కింది. ఆ గౌరవం ప్రతి తల్లి తండ్రికి రావాలి అని అన్నారు. దేశ ఆడ బిడ్డల నుదిటి బొట్టు తుడిచిన వారికి బుద్ధి చెప్పాడని నా నుదిటి బొట్టు గా వెలుగుతున్న నా భర్త వల్ల గర్వంగా ఉందని ఆమె అన్నారు.శ్రీ రమేష్ రాకతో ఆయన భార్య తోట లత గారు భావోద్వేగంతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముక్క శ్యాం సుందర్,రాగి రాజేంద్రప్రసాద్, పసునూరి వెంకట రాజశేఖర్ ,అక్కనపల్లి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



- ఆర్మీ జవాన్ శ్రీ రమేష్ ను స్నేహితులు సన్మానిస్తున్న దృశ్యం

## సేవాలాల్ మహారాజ్ మందిర వార్షికోత్సవంలో కవిత

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి
మేడ్చల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న తండా గా ప్రసిద్ధి చెందిన సేవాలాల్ తండా లోని సేవాలాల్ మహారాజ్ ఆలయం 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఏమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసి గురువారం పాల్గొనడం జరిగింది.ఆలయం దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.బోగ్ బండార్ కార్యక్రమంలో కవిత మల్లారెడ్డి తో పాటు మేడ్చల్ భాస్కర్ యాదవ్,స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## భజన సంఘాల సమ్మేళనం







**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

అహల్యా బాయి హోల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం రాత్రి నగనూరు గ్రామం కేంద్రంగా 15 గ్రామాల భజన సంఘాలతో సమ్మేళనం జరిగింది. సుమారు 200 మంది భజన భక్తులు వచ్చారు. కుల వివక్షత, అంటరాని తనం లేని సమరసత కలిగిన సమాజాల్ని నిర్మించుకోవాలని,వేదం,ఉపనిషత్తులు,రామాయణ, భారతాల్లో లేని దురాచారాలు నేడు పాటించటం సరియైనది కాదని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవటం, ప్రజల్లో ఆధ్యాత్మిక భావాల్ని వ్యాప్తి చేయటంతో పాటు భగవంతుని ముందు అందరూ సమానమేనని అనే ఆలోచన కలిగించటంలో భజన బృందాలు ప్రముఖ పాత్ర పోషించాలని, మహిళా సాధికారత కు ప్రతీకగా నిలిచిన అహల్యా బాయి బాటలో నడిచి,దేశభక్తి,దైవ భక్తి అలవర్చుకోవాలని ముఖ్య అతిథి,అఖిల భారత సమరసత కళా విభాగం కన్వీనర్ శ్రీ అప్పాల ప్రసాద్ జి ఉద్బోధించారు.రాష్ట్ర కార్యదర్శి రామారావు,జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, ఆలయ నిర్వహకులు శ్రీహరి రెడ్డి,జగన్,నర్సింగ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంతోష్ పాల్గొన్నారు..

## వికాస తరంగిణి స్వర్ణామృత ప్రాసన గుళికల వితరణ



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 29**

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ రామానుజ స్వామి వారి దివ్య ఆశీస్సులతో మన హుజరాబాద్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో పుష్యమి నక్షత్ర రోజున అనగా శనివారం మే 31 వ తేదీన ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు స్వర్ణ అమృత ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించడానికి హుజరాబాద్ వికాస తరంగిణి నిర్ణయించినది.
ఇట్టి స్వర్ణామృత ప్రాసన గుళికలు ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆయుర్వేదిక గుళికలతో పిల్లల మానసిక సామర్థ్యాలు,జీర్ణ శక్తి నీ మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, చర్మానికి నిగారింపును ఇస్తుంది, జ్ఞాపకశక్తినిమెరుగుపరుస్తుంది. మేధాశక్తిని పెంచుతుంది. శరీర క్రియలను వేగవంతం చేస్తుంది. మాటలు ఆలస్యంగా వస్తున్న పిల్లలకు సహాయపడుతుంది, గ్రహదోషాలను దూరం చేస్తుంది, అతి ప్రవృత్తి గల పిల్లలను నియంత్రిస్తుంది. ఆటిజం ను ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది ఇట్టి గుళికలు కుల మత భేదాలతో సంబంధం లేకుండా ప్రతినెల మన హుజురాబాద్ లోని శ్రీ సీత రామచంద్ర స్వామి వారి ఆలయంలో పుష్యమి నక్షత్రం రోజున ఉదయము 7 గంటల నుండి 10 గంటల మధ్యన ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి గుళికలను వేసుకోవడానికి అరగంట ముందు అరగంట తర్వాత ఏమి తినకుండా ఉండవలెను కావున హుజరాబాద్ పట్టణ ప్రజలు పిల్లలు ఆరు నెలల నుండి ,16 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి ఇట్టి మహత్తర కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ముందుకు రావాలని కోరుకుంటున్నాం.పుష్యమి నక్షత్రం నాడు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు తద్వారా అన్ని మూలికల యొక్క ఔషధ విలువల శక్తి పెరుగుతాయి ఇది ఔషధ శక్తిని పెంచుతుంది మరియు రోగనిరోధక శక్తిని మరియు పిల్లల జ్ఞాపకశక్తిని మెరుగుపరుచును.అందువల్ల ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ యొక్క ఔషధాన్ని అన్ని వికాస తరంగిణి కేంద్రాల్లో ఉమ్మడి వరంగల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారి సౌజన్యం తో హుజరాబాద్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరా చార్యులు వికాస తరంగిణి హుజురాబాద్ శాఖ సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, డా. దివిటీ అంజనీ దేవి, చిదురాల శ్రీనివాస్, చెరుకుపల్లి శ్రీవాణి, యతిపతి నిరంజన్ కుమార్, అక్కినపల్లి శ్రవణ్, దాసి కుమారస్వామి, చల్లూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు .

## వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు.

# శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి

- కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గురువారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్పూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా వుండాలని భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఏం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐలు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పెంచి వినియోగదారులను నిలుపుకోవాలి

- నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలి
- పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి
- కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్




కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు, బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- బీసీ అజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్
-హుజూరాబాద్ ఏసిపి, మున్సిపల్ కమిషనర్ కు విన్నపం





**కరపత్రం ప్రతినిధి హుజూరాబాద్ : మే 29**

హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ అజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ పద్మశాలి కుల సంఘాల నాయకులతో కలిసి హుజూరాబాద్ ఏసిపి మాధవి, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు మృత్యువాత చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఇటీవలే ఈ విషయం పై విశాల భారతి పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురణ కావడం జరిగిందని తెలిపారు.హుజూరాబాద్ చౌరస్తాలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంగతి అందరినీ కలచివేసిందని ఇలాంటి సంఘటనలు హుజూరాబాద్ గతంలో చాలా చోట్ల జరిగాయని అన్నారు. హుజూరాబాద్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో,సైదపుర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చును అని, మేజర్ ప్రాంతాల్లో సిసి కెమెరా లను అమర్చాలని కోరారు.బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు,టూ వీలర్ వెహికిల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోని ప్రజలు ప్రాణాలను కాపాడాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ తరపున కోరుతున్నామని అన్నారు.ఈ బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, నిమ్మల ఇస్మాయినా, నాయి బ్రాహ్మణ సంగం డైరెక్టర్ నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని వ్యాఖ్యలపై మమతా బెనర్జీ ఫైర్

- టీవీ చర్చకు సిద్దమేనా అంటూ సవాల్
- బెంగాల్‌పై కోసాధింపు చర్యలు తగవని హితవు

కరపత్రం ప్రతినిధి కోల్‌కతా,మే29

ప్రధాని మోడీ-పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. గురువారం ప్రధాని మోడీ పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వమే లక్ష్యంగా మోడీ విమర్శలు గుప్పించారు. మమతను ఉద్దేశించి 'నిర్మత' అనే మాటను ఉపయోగించారు. హిందీలో క్రూరత్వం అని అర్థం వచ్చే విధంగా 'నిర్మత' అనే మాటను ప్రధాని మోడీ ఉపయోగించారు. మమత శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని.. పౌరుల భద్రతను విస్మరించిందని ఆరోపించారు. గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ముర్షిదాబాద్, హల్దాలో హింస చెలరేగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లను దృష్టిలో పెట్టుకుని మోడీ విమర్శలు గుప్పించారు. మోడీ విమర్శలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. 'ఆపరేషన్ సిందూర్' మాదిరిగా 'ఆపరేషన్ బెంగాల్' చేస్తామని మోడీ వ్యాఖ్యానించడంపై ధ్వజమెత్తింది. ఈ వ్యాఖ్య బెంగాల్ ప్రజలను అవమానించడమేనన్నారు. ప్రతిపక్షం కేంద్రానికి మద్దతుగా విదేశాల్లో అంతర్జాతీయ వేదికలపై ఆపరేషన్ సిందూర్ గురించి టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ గొంతు వినిపిస్తుంటే.. మోడీ మాత్రం రాజకీయ హోలీ ఆడుతున్నారని మండిపడ్డారు.

# వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంపై ఆ ప్రచారం నమ్మొద్దు: ఈవో వినోద్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ మే 29**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఈవో వినోద్ గురువారం మీడియాకి తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని ఆలయ ఈవో వినోద్ కోరుతున్నారు. వేములవాడ రాజన్న ఆలయం గురించి ఎలాంటి సమాచారం అయినా అఫీషియల్ గా దేవాదాయ శాఖ నుంచి కానీ ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని భక్తులు విశ్వసించాలని,ఎవరు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దన్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ




**జాతీయ భూమి ప్రతినిధి గోదావరిఖని మే 29:**

రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో 29వ రోజు ఉచిత మజ్జిగ పంపిణీ తూముల అశోక్ రావు సహకారంతో గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. క్లబ్ సభ్యులు చింతల రాజిరెడ్డి, తూముల రాజేశ్వర్ రావు, చందుపట్ల మల్లారెడ్డి, కోలేటి శ్రీనివాస్, కొమురవెల్లి సుధాకర్, చిలుకలపెల్లి తిరుపతి, కొల్లూరి శ్రీనివాస్, బయ్యాగోనీ శ్రీనివాస్, అవునూరి శ్రీనివాస్, చింతకింది కృష్ణ, నామని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు పై ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన మహిళలు






**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 29**

ఇటివలతెలంగాణరాష్ట్రప్రభుత్వంవిడుదలచేసినఇందిరమ్మఇండ్ల జాబితాలో ఇష్టానుసారంగా సమీప బంధువులకు జాబితాలో పేరును చేర్చి నిజమైన లబ్ధిదారుల పేర్లు లేకపోవడంతోజమ్మికుంట మండలంలోని మడిపల్లి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మికుంట ఎంపీడీవో కు అవకతవకాలపై వివరించి తిరిగి జాబితా తయారు చేయాలని ఇందిరమ్మఇండ్లు తయారు చేసే కమిటీ ఇస్తానుసారంగా తయారు చేయించారని వాపోయారు అట్టి అనేక అవకతవకలు జరిగాయి అంటూ వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఖనిలో కనువిందు చేస్తున్న మే పుష్పం..

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 29:**



భారతదేశంలో మే పుష్పం అని పిలిచే ఫుట్బాల్ లిల్లీ లేదా ఎర్రని బంతుల ఆకట్టుకునేలా కనిపించే ఈ పుష్పాన్ని మే పుష్పం అంటారు వేసవికాలంలో తీవ్ర ఎండల నేపథ్యం లేదా ఏప్రిల్, మే నెలలో వర్షాలు ప్రారంభానికి సూచికగా మే పుష్పం వికసిస్తుంది. గోదావరిఖని ఎల్బి నగర్, రాజీవ్ నగర్ లకు చెందిన పందిళ్ల స్వరూప-శ్యామ్ సుందర్, ఎదులాపురం నాగరాణీ-సుధీర్ బాబు లు ప్రకృతి ప్రేమికులు వారి నివాసంలో విభిన్న రకాల పూల మొక్కలు, పచ్చని చెట్లతో ప్రకృతి రమణీయంగా కనువిందు చేస్తుంది. రోహిణి కార్తె రావడం మే పుష్పం వికసించడంతో ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది.